## 10 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**టి మీడియా, డిసెంబర్ 1, ఖమ్మం:** ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి గైర్హాజరైన 10 మంది అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి 10 మంది అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం అందించకుండా గైర్హాజరు కావడం పట్ల జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ఎన్నికల విధులు చాలా కీలకమని, వీటిని సరిగ్గా చేసేందుకు సిబ్బందిని సన్నద్ధం చేసేందుకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తే, వీటికి హాజరు కాని 10 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ, వీరిపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోవద్దో వెంటనే సమాధానం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.


ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 15
సంచిక : 92
పేజీలు : 3

మంగళవారం,డిసెంబర్ 02, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


# నేడు సీఎం రాక

## కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీప్రజలకు అంకితం





**టీ మీడియా,డిశంబర్ 1,కొత్తగూడెం:** డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. యూనివర్సిటీ ప్రాంగణంలోని మౌలిక సదుపాయాలు, విభాగాల ఏర్పాట్లు, ఆతిథ్య సదుపాయాలు, భద్రత, సభాస్థలి ఏర్పాట్లు, రవాణా నిర్వహణ వంటి అంశాలను శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఏ లోపం ఉండకుండా సమన్వయంతో పనిచేయాలని సంబంధిత విభాగాలకు ఆయన ప్రత్యేక సూచనలు జారీ చేశారు.దేశంలోనే తొలి పూర్తిస్థాయి భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయంగా అవతరించబోయే ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ప్రారంభోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పర్యవేక్షణలో పూర్తయ్యాయి.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ యూనివర్సిటీ అధికారికంగా ప్రజలకు అంకితం కానుంది. మౌలిక సదుపాయాలతో ప్రకాశవంతంగా తీర్చిదిద్దిన యూనివర్సిటీ ప్రాంగణం ప్రాంతీయ గౌరవాన్ని మరింత పెంచింది.కొత్తగూడెం ప్రాంతం

మిగతా 2లో





## మార్చి నాటికి పనులు పూర్తి

**-మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**టీ మీడియా,డిశంబర్ 1,ఖమ్మం:** మార్చి 2026 నాటికి ఖమ్మం నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సోమవారం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో ఖమ్మం నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి గత ఏడాది మున్నేరు వరదల వల్ల వేలాది ప్రజలు ఇబ్బంది పడ్డారని, ప్రతి సంవత్సరం వరదల కారణంగా ఖమ్మం నగరంలో 10 డివిజన్ల ప్రజలు నిరాశ్రయులు అవుతున్నారని, దీనికి శాశ్వత పరిష్కారంగా ప్రభుత్వం మున్నేరు నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు.రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అడ్డంకిగా మారిన భూసేకరణ సమస్య, భూ ఆక్రమణల తొలగింపు ప్రక్రియ వేగవంతం చేసి, నిర్మాణ పనులు వేగవంతం చేస్తూ నిర్దిష్ట గడువు మార్చి 2026 లోగా పనులు పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని అన్నారు. ఎస్టీపి నిర్మాణం, కేబుల్ బ్రిడ్జ్ దగ్గర రోడ్డు వెడల్పు పనులు, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, 10 రోజులలో భూములు సంబంధిత ఏజెన్సీలకు అప్పగించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. రాష్ట్రంలో 3 కేబుల్ బ్రిడ్జిలు ఉన్నాయని, హైదరాబాద్ లోని దుర్గం చెరువు, కరీంనగర్ లోని మానేరు నదిపై

మిగతా 3లో



### సమన్వయంతో

## పనిచేయండి

### డీసీసీ అధ్యక్షుడికి

### మంత్రి పొంగులేటి పిలుపు

**టి మీడియా, డిసెంబర్ 1,ఖమ్మం :** జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం సంజీవ్ రెడ్డి భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకారం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

మిగతా 3లో

## ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి**



**టి మీడియా, డిసెంబర్ 1, భద్రాద్రి కొత్తగూడెం:** గ్రామ పంచాయతీ ఎన్నికలు పక్కడిబందిగా నిర్వహించాలి అని సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 సందర్భంలో, జిల్లా ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్, గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి, ఎలక్షన్ ఎక్స్‌పెన్డిచర్ పరిశీలకురాలు లావణ్యతో కలిసి, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, ఏ ఓ లు, ఏ ఈ ఓ లతో సమావేశమై ఎన్నికల ఏర్పాట్లు, నిర్వహణ, భద్రతా చర్యలు, పోలింగ్‌కు సంబంధించిన అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, నోడల్ అధికారులు, పోలీస్ సిబ్బంది మరియు అన్ని సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించి, ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలి అని హెచ్చరించారు. ప్రజలు ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల భద్రతా ఏర్పాట్లను క్రమానుగుణంగా పరిశీలించాలని, అన్ని శాఖలు సమన్వయం గా పనిచేయాలని ఆయన స్పష్టంగా ఆదేశించారు. మొదటి దశ నామినేషన్ల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసుకుని, రెండవ దశ నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందన్నారు.పోలింగ్ రోజు, ముందురోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పటిష్ట భద్రత, మద్యం నియంత్రణ, పోలింగ్ నిర్వహణలో తగిన సమగ్రత కోసం వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ వంటి కీలక అంశాలపై కూడా సవివరమైన సూచనలు అందించారు. అన్ని కార్యకలాపాలు తగిన విధంగా కొనసాగుతున్నాయా అని నిరంతరం పర్యవేక్షిస్తూ, సమస్యలు తక్షణమే పరిష్కరించబడేలా అధికారులకు ఆదేశించారు.రోజు వారి నివేదికలు క్రమం తప్పకుండ సమయానసారం అందించాలని అన్నారు.ఎలక్షన్ వ్యయ

మిగతా 2లో



## మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో చెరకు గానుగ

**-ప్రారంభించిన మాజీ ఎంపీ నామ**

**-చెరుకు రైతుకు**

**అరకిలో పంచదార ఉచితం**

:మండలం, రాజేశ్వరపురం గ్రామం లోని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 2025-26 సీజన్ చెరకు గానుగ సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, కర్మాగార వ్యవస్థాపకులు నామ నాగేశ్వరరావు, చిన్నమ్మ దంపతులు ప్రారంభించారు.

మిగతా 2లో

# మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో చెరకు గానుగ



**-ప్రారంభించిన మాజీ ఎంపీ నామ**

**-చెరుకు రైతుకు అరకిలో పంచదార ఉచితం**

**టి నేమీడియా,డిసెంబర్ 1,నేలకొండపల్లి(ఖమ్మం)** :మండలం, రాజేశ్వరపురం గ్రామం లోని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 2025%-%26 సీజన్ చెరకు గానుగ సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, కర్మాగార వ్యవస్థాపకులు నామ నాగేశ్వరరావు, చిన్నమ్మ దంపతులు ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని చెరకు గానుగ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రైతులను నామ ఆప్యాయంగా పలకరించి, వారి బాగోగులు గురించి తీసుకున్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ కర్మాగారం కొన్నప్పటి నుండి ఆర్థికంగా భారీ నష్టాలు వస్తున్నప్పటికీ ఒక రైతు బిడ్డగా రైతుల కష్టాలు తెలిసిన వాడిగా రైతన్నలకు అండగా ఉంటూ రైతు శ్రేయస్సు దృష్ట్యా కర్మాగారాన్ని నడిపిస్తున్నాము అని తెలిపారు. దేశంలోనే తొలి సారిగా రైతు సోదరుల కోరిక మేరకు టన్ను చెరుకు సరఫరా చేసిన రైతులకు అరకిలో పంచదార 2026-27 గానుగ సీజన్లో ఉచితంగా ఇస్తామని నామ ప్రకటించారు. ఈ కర్మాగారం అభివృద్ధికి మేనేజింగ్ డైరెక్టర్ నామ కృష్ణయ్య అహర్నిశలు కృషి చేస్తూన్నారని, భవిష్యత్తులో కూడా సిబ్బంది అంకిత భావంతో పని చేస్తూ ముందుకు సాగాలన్నారు. కర్మాగారాన్ని నమ్ముకొని దాని వెనుక వేలాది మంది రైతులు, వందలాది కుటుంబాల జీవనం ఉందని, అందుకే ఎన్ని కష్టాలు, నష్టాలూ వచ్చినప్పటికీ నిబద్ధతతోనూ ఈ కర్మాగారాన్ని ముందుకు తీసుకుపోతున్నామని నామ స్పష్టం చేశారు.



రైతు సోదరులందరూ చెరకు విరివిగా సాగు చేసి కర్మాగారం అభివృద్ధికి తోడ్పడటంతో పాటు రైతు సోదరులు అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నామన్నారు. రైతులు అభివృద్ధి తనకు ముఖ్యమని, రైతులతోనే కర్మాగారం ముందుకు సాగుతుందని నామ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఏ చెక్కర కర్మాగారం ఇవ్వని విధంగా టన్నుకు అత్యధిక మద్దతు ధర ఇవ్వడంతో పాటు, రైతులకు ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీకి కంటే మధుకాన్ చెక్కర కర్మాగారం అధిక సబ్సిడీ ఇవ్వడం విశేషంగా చెప్పుకోవచ్చు. దేశీయంగా అనేక రాష్ట్రాల్లో చెక్కర పరిశ్రమలు మూతబడుతున్నప్పటికీ తెలంగాణ బిడ్డగా చెరకు రైతుల సంక్షేమం కొరకు కర్మాగారాన్ని నడిపిస్తూ కృషి చేస్తున్న నామను రైతన్నలు పెద్ద ఎత్తున అభినందించారు.

ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల చెరకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని చెరకు గానుగ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కెన్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రావు, ఏవిపి వై. కోటయ్య, డీజీఎం కేన్ అప్పారావు, ఏజీఎం హెచ్ఆర్ నరేష్, విభాగాధిపతులు, ఫ్యాక్టరీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులుతో పాల్గొని కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు.



## బెల్ట్ షాపులు నిర్వహకులకు బైండోవర్

**-మధిర రూరల్ సి ఐ మధు**

**టి మీడియా,డిసెంబర్ 1, మధిర:**
గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరగాలంటే గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా నిర్వహిస్తున్న మద్యం అమ్మకాలను కట్టడి చేయాలని మధిర రూరల్ సిఐ డి.మధు అన్నారు. సోమవారం మధిర రూరల్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సిఐ పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్న 31 మంది దుకాణ యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించి, తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో మద్యం మత్తులో ఘర్షణ వాతావరణంతో పాటు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉంటుందని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లోని కిరాణా షాపుల్లో బెల్ట్ దందా సరికాదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలలోని స్థానిక పరిస్థితులు ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందస్తు సమాచారం తెలుసుకోవాలని అన్నారు. ఎన్నికలలో ఎలాంటి సంఘటన జరగకుండా పోలీస్ పెట్రోలింగ్ తో పాటు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## నేడు సీఎం రాక

విస్తారంగా కలిగిన బొగ్గు గనులు, ఖనిజ వనరులు, భూమి అంతర్గత నిర్మాణాలకు సంబంధించిన విశిష్టతల నేపథ్యంలో, గతంలో స్థాపించబడిన మైనింగ్ ఇంజినీరింగ్ కాలేజీని ఆధునిక భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయంగా మార్చడం రాష్ట్ర ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం. ఈ విద్యాసంస్థ ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులతో పాటు దేశమంతటా ఉన్న విద్యార్థులకు అత్యున్నత శాస్త్రీయ పరిశోధనా అవకాశాలను అందించనుంది.జియాలజీ, జియోఫిజిక్స్, జియోకెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ వంటి కీలక విభాగాలతో కూడిన ప్రత్యేక కోర్సులు ఏర్పాటు చేయబడుతున్నాయి. వీటి ద్వారా ఖనిజ అన్వేషణ, భూకంప శాస్త్రం, హైడ్రోజియాలజీ, జలవనరుల నిర్వహణ, విపత్తు నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో విద్యార్థులు ప్రామాణిక జ్ఞానం, ఆధునిక పరిశోధనా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం లభించనుంది.కోల్ మైన్స్ కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెం ప్రాంత ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకుని, భూకంప విశ్లేషణ, వరదల అధ్యయనం, భూగర్భ జలాల పరిశోధన, ఖనిజ సంపద అన్వేషణకు శాస్త్రీయ వేదికగా ఈ విశ్వవిద్యాలయం నిలవనుంది.



## కమ్యూనిస్టులను గెలిపించండి: సిపిఎం

**టి మీడియా ,డిసెంబర్ 1 ,నెల్లికుదురు:**నిత్యం సమస్యలపై ప్రజల కొరకు పోరాడే కమ్యూనిస్టులను స్థానిక ఎన్నికల్లో సర్పంచులుగా, వార్డు సభ్యులుగా గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ దర్శి సభ్యులు గునిగంటి రాజన్న ప్రజలకు పిలుపునిచ్చారు. మచ్చ వెంకన్న అధ్యక్షతన మునిగలవీడులో సోమవారం ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశం జరిగింది. దీనికి ఆయన హాజరై మాట్లాడుతూ.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతూ కార్మికులు,కర్షకులు,మహిళల సమస్యలపై గళమెత్తే వారు కమ్యూనిస్టులే అన్నారు. మునిగలవీడులో ఇసంపెల్లి సంగీతను భారీ మెజారిటీతో గెలిపించాలన్నార.కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు నాయకులు సత్యనారాయణ,యాకుబ్,మచ్చ వెంకన్న,బోడ మంగ్య,బండ వెంకన్న,సోమ కమలాకర్,భూక్య బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



## బ్యాలెట్ బాక్స్ లు పరిశీలన

**టి మీడియా ,డిసెంబర్ 1, ఇనుగుర్తి:**మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు మధుకర్ బాబు సోమవారం బ్యాలెట్ బాక్స్ లను పరిశీలించారు. ఓపెన్ చేయడం వాటిని భద్రపరచడం వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ సుంకరి శ్రీనివాస్, ఎంపీడీవో పార్థసారథి,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జినుగు మరియన్న, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో నిర్దోషి

**టీ మీడియా,డిశంబర్ 1ఖమ్మం :** కడారు ధర్మారావుకు బకాయిగా ఉన్న డబ్బులపై 2019లో రాయల వెంకటేశ్వరరావు ఇచ్చిన చెక్ బౌన్స్ కావడంతో ఈ కేసు కోర్టు దాకా వెళ్లిన విషయం తెలిసిందే. బాధితుడు కోర్టును ఆశ్రయించగా, గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సమగ్ర విచారణ చేపట్టారు.విచారణలో సమర్పించిన సాక్ష్యాధారాలు, సాంకేతిక అంశాలను తీవ్రంగా పరిశీలించిన కోర్టు నిందితుడిపై ఆరోపణలు ఏవీ నిలబడలేదని స్పష్టంచేసింది. దీంతో కేసును కొట్టివేస్తూ, నిందితుడికి పూర్తిస్థాయి ఊరట కల్పిస్తూ నిర్దోషిగా ప్రకటించే తీర్పు వెలువరించింది.నిందితుడి తరఫున న్యాయవాదులుగా కొలకలూరి ప్రసాద్, కటారపు నవీన్ బాబు, తేజావత్ అరవింద్ జైదీప్, గంట రమేష్‌బాబు వ్యవహరించారు.



## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

**టీ మీడియా,డిసెంబర్ 01, సింగరేణి (కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో మూడో విడత స్థానిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియలలో భాగంగా, మండలంలో ఏర్పాటుచేసిన 13 నామినేషన్ స్వీకరించే సెంటర్లను మండల తహసిల్దార్, ఎంపీడీవో ,ఎంపీవో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రాల ఏర్పాట్లు, సౌకర్యాలు, నియంత్రణ వ్యవస్థలపై సమగ్రంగా దృష్టి పెట్టామన్నారు.పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు, మార్గదర్శకాలు ఇచ్చారు.ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలు, సలహాల ప్రకారం, నామినేషన్ ప్రక్రియ మరింత క్రమంగా, సజావుగా, నామినేషన్ వేసే ప్రజలకు సౌకర్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు, ఈ మార్గదర్శక సూచనల అమలు వల్ల ఎన్నికల ప్రక్రియలో అవినీతిని నివారించడం, పారదర్శకతను పెంపొందించడం సాధ్యమని వారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అన్నిచోట్ల బీఆర్ఎస్ గెలుపొందాలి

**మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్**

**టి మీడియా, డిసెంబర్ 1, ఇనుగుర్తి/నెల్లికుదురు** :స్థానిక ఎన్నికల్లో అన్నిచోట్ల బీఆర్ఎస్ విజయ డంకా మోగించాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆకాంక్షించారు. లోకల్ బాడీ ఎలక్షన్లో పురస్కరించుకొని ఇనుగుర్తి,నెల్లికుదురు మండలాలలో బిఆర్ఎస్ అభ్యర్థులు,నాయకులు, కార్యకర్తలతో సోమవారం జరిగిన సమావేశంలో శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయని విధానాన్ని ఓటర్లకు వివరించాలన్నారు.2 సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ సంక్షేమాన్ని అభివృద్ధిని వదిలివేసిందని విమర్శించారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల లో పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న,బొబ్బిలి మహేందర్ రెడ్డి,బేతమల్ల చంద్రయ్య,దార్ల రామ్మూర్తి,పరిపాటి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, వెన్నాకుల శ్రీను,బత్తిని అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

పరిశీలకురాలు లావణ్య మాట్లాడుతూ, అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా కట్టుదిట్టమైన నియంత్రణ చర్యలు అమలు చేయాలని, ఎఫ్ఎస్ఈ (ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్) మరియు ఎస్ఎస్ఈ (స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్) బృందాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ నిర్వహించమని సూచించారు. అభ్యర్థుల ఖర్చులు, పత్రికా ప్రచారం, సోషల్ మీడియా వ్యూహాలు వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు.ఈ సమావేశం లో సిపిఓ సంజీవరావు, ఇన్చార్జి డిపిఓ సుధీర్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, అడిషనల్ డి ఆర్ డి ఓ రవి, ఏవోలు ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిర్లక్ష్యంపై జర్నలిస్టుల

## గర్జన పోస్టర్ ఆవిష్కరణ

### డిసెంబర్ 3న హైదరాబాద్‌లో మహా ధర్నా

**టీ మీడియా, డిసెంబర్ 1,మేడ్చల్:**తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో డిసెంబర్ 3వ తేదీన హైదరాబాద్‌లోని మాసాబ్ ట్యాంక్ వద్ద ఉన్న సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం ముందు భారీ ధర్నా జరగనుంది. ఈ ధర్నా కు సంబందించిన పోస్టర్ ను సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో యూనియన్ అధ్యక్షులు గోలిపల్లి దయాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా, ప్రధాన కార్యదర్శి రెడ్డెబోయిన మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వారు సలహాదారులు గుంటూరు శేఖర్ తో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యల పట్ల తీవ్రమైన నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందని, గత 12 సంవత్సరాలుగా జర్నలిస్టుల జీవితాలు ఏ మాత్రం మెరుగుపడలేదని ఆరోపించారు. జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లలో అక్రిడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయడం, ఆరోగ్య బీమా పథకాన్ని పునరుద్ధరించడం, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం, వృత్తి కమిటీలను ఏర్పాటు చేయడం, సంక్షోభంలో ఉన్న చిన్న, మధ్యతరగతి పత్రికలను ఆదుకోవడం వంటివి ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని వారు విమర్శించారు. ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్ర అసంతృప్తి నెలకొనడంతో, ఇటీవల రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలని నిర్ణయించాలు ఈ ఆందోళన కార్యక్రమంలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని తమ డిమాండ్లను సాధించుకోవాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె. విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణతో పాటు యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరుగు తుందన్నారు. పెద్ద ఎత్తున జర్నలిస్టులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి శర్మ, వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు కలికి మూర్తి, పత్రాల సురేష్ గౌడ్, జర్నలిస్టులు సీహెచ్ శ్రీనివాస్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, ప్రవీణ్, సైదులు, సంతోష్, రాజిరెడ్డి, సంతోష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగబాబు, నవీన్, అన్వార్, కృష్ణ గౌడ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ను కలిసిన డీసీసీ అధ్యక్షురాలు

**టి మీడియా, డిసెంబర్ 1,భద్రాచలం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా నియమితులైన తోట దేవిప్రసన్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే తెల్లం ఆమెకు అభినందనలు తెలియజేస్తూ, పార్టీని నమ్ముకుని కష్ట పడ్డ ప్రతి ఒక్కరు అధిష్టానం దృష్టిలో ఉన్నారని, గత పదేళ్లు ప్రతిపక్ష పాత్రలో మహిళలను ఏకం చేసిన పోరాటాలను ఎవరు మర్చిపోలేదని, పార్టీని బూత్ స్థాయి నుంచి బలపర్చేందుకు కృషి చేయాలన్నారు.ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతం కోసం మరింత కఠినంగా శ్రమించాలని సూచించారు. 2029లో రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిగా చూడాలంటే ప్రతీ కార్యకర్తను చైతన్యవంతం చేస్తూ, సమిష్టిగా కష్టపడి పనిచేయాలని దేవి ప్రసన్న ను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, మాజీ కౌన్సిలర్ పరమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు రామ్మూర్తి, కల్లూరి సంపత్, కాంగ్రెస్ నాయకులు మాజీ ఏఎంసి చైర్మన్ రాంబాబు, జయప్రకాష్, ఆంతోటి పాల్, జానీభాయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం సర్పంచ్ ఎన్నికలకు మోక్షం

### 11ఏళ్ల తర్వాత ఎలక్షన్

**టి మీడియా, డిసెంబర్ 1, భద్రాచలం :** తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మొదటిసారి భద్రాచలం గ్రామపంచాయతీకి ఎన్నికలు జరగబోతున్నాయి.. మోగిన స్థానిక ఎన్నికల నగారాతో భద్రాచలం ప్రజల నిరీక్షణకు మోక్షం కలుగుతుంది. స్వయంపాలనకు ద్వారాలు తెరుచుకోవడంతో ఆశావహులు, ప్రజల్లో జోష్ వచ్చింది. భద్రాచలానికి సర్పంచ్ అంటే రెండో ఎమ్మెల్యే అంత క్రేజీ ఉండటంతో అన్ని పార్టీలు ఫోకస్ పెట్టారు.11ఏళ్లుగా భద్రాచలం స్థానిక సంస్థల ఎన్నిలకు నోచుకోలేదు. ఎన్నికల షెడ్యూల్ భద్రాచలం సర్పంచ్ ఎన్నికలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొదటి విడతలోనే భద్రాచలం స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. డిసెంబర్ 11న ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 3న అధికారులు అభ్యర్థుల జాబితా విడుదల చేయనున్నారు. డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ జరుగుతుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు నిర్వహిస్తారు. లెక్కింపు తర్వాత గెలిచిన అభ్యర్థుల వివరాలను ఎన్నికల అధికారులు ప్రకటించనున్నారు. పోటీ చేసేందుకు సర్పంచ్ అభ్యర్థి కోసం ఎస్టీ అన్ రిజర్వుడ్, 20 వార్డులకు ఎస్టీ ఉమెన్ రిజర్వుడు 5, ఎస్టీ 5, ఉమెన్ రిజర్వుడు 5, అన్ రిజర్వుడు 5గా కేటాయించారు. ఎన్నికలు నిర్వహించేందుకు మొత్తం 60 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.దశాబ్ద కాలం తరువాత భద్రాచలంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతుండడంతో అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. దేశంలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన శ్రీసీతారామ చంద్ర స్వామి దేవస్థానం ఉండటంతో పాటు,సుమారు అరవై వేల మంది ప్రజానీకం ఉన్న అతి పెద్ద గ్రామ పంచాయతీ భద్రాచలం. అర్థిక వనరులు ఎక్కువగా ఉండటంతో భద్రాచలం సర్పంచ్ పదవికి క్రేజ్ ఉందతి. ఆశావాహుల్లో తీవ్ర పోటీ , ఉత్కంఠ నెలకొంది. ప్రధాన పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసేందుకు ఉత్సహంగా ఉన్న వారు



ప్రధాన రాజకీయ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు ప్రారంభించారు. మరికొందరు ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.అత్యధికంగా గిరిజనులు ఉన్న ప్రాంతం కావటంతో వారికే ప్రాధాన్యత ఇవ్వాలనే వాదన తెరపైకి వచ్చింది. భద్రాచలం నియోజకవర్గంలో అన్నీ పార్టీలు తమ అభ్యర్థులుగా గిరిజనులను మాత్రమే ప్రకటించే ఛాన్స్ ఉండాలంటున్నారు. ఏది ఏమైనా ఈసారి భద్రాచలంలో స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం నెలకొనడంతో పట్టణ వ్యాప్తంగా హర్షం వ్యక్తం అవుతోంది.

## ఎంపీడీవో ఆఫీస్ పైకి ఎక్కి ఆత్మహత్యాయత్నం



**టి మీడియా, డిసెంబర్ 1, సత్తుపల్లి:**తన భార్యను కాపురాన్ని పంపించాలంటూ సోమవారం ఎంపీడీవో కార్యాలయం పైకి ఎక్కి ఆత్మహత్యాయత్నం చేసుకుంటానని బెదిరించాడు. పలుమార్లు బ్లేడుతో చేతి పై గాయాలు చేసుకున్నాడు. తల్లాడ మండలం కుర్నవెల్లి గ్రామానికి చెందిన మాడుగుల గోపి అదే మండలము మల్లారం గ్రామానికి చెందిన ఓ యువతి తో వివాహం అయింది. మూడు రోజుల క్రితం భార్య భర్తలు మధ్య గొడవలు రావడంతో గోపి తన భార్యను కొట్టడంతో తల్లాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి పుట్టింటికి వెళ్ళింది. గోపిని పోలీస్ స్టేషన్ కు పిలిపించడ%శీ%తో తనకు ఎటువంటి న్యాయం జరగలేదని తన భార్యను కాపురానికి పంపించాలని బాధితుడు బిల్డింగ్ పైకి ఎక్కినానని తెలిపాడు. సమాచారం తెలుసుకున్న తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో సురేష్ బాబు, పోలీసులు, స్థానికులు అక్కడ చేరుకొని సర్ది చెప్పడంతో యువకుడు కిందికి దిగి వచ్చాడు. విషయం తెలుసుకున్న భార్య కూడా తన తల్లిదండ్రులతో అక్కడకి రావడంతో వివాదం సద్దుమణిగింది.

## వాడపల్లికి ప్రతి శుక్రవారం డీలక్స్ బస్సు

### డిపో మేనేజర్ ఊటుకూరి సునీత



**టి మీడియా, డిసెంబర్ 1,సత్తుపల్లి:** సత్తుపల్లి డిపో నుండి ఆంధ్రప్రదేశ్ లోని వాడపల్లికి ప్రతి శుక్రవారం రాత్రి 10 గంటలకు ప్రత్యేక డీలక్స్ బస్సు ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి సునీత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లి డిపో నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పుణ్యక్షేత్రమైన వాడపల్లి ప్రతి శుక్రవారం డీలక్స్ బస్సు నడుపుటకు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. శుక్రవారం రాత్రి 10 గంటలకు సత్తుపల్లి బస్టాండ్ నుండి డీలక్స్ బస్సు బయలుదేరి వాడపల్లి చేరుకుంటుందని. దర్శనానంతరం ఉదయం 8 గంటలకు వాడపల్లి నుండి బస్సు బయలుదేరుతుందని అన్నారు. చార్జీ పెద్దలకు 630 రూపాయలు పిల్లలకు 340 నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. ఆన్లైన్ రిజర్వేషన్ ద్వారా టికెట్లను బుకింగ్ చేసుకోవచ్చునని అన్నారు. రిజర్వేషన్ నెంబర్ 68515 నంబర్తో టికెట్ల బుకింగ్ చేసుకోవచ్చు అన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా డిపో మేనేజర్ కోరారు. మరిన్ని వివరాలకు 9866619189,9550767375, 9959225962 లను సంప్రదించవచ్చునని అన్నారు.

## వాహనాల తనిఖీలో భారీ మద్యం పట్టివేత



**టి మీడియా, డిసెంబర్ 1,చివ్వెంల:** దూరాజ్‌పల్లి ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో మద్యం అక్రమ రవాణా వెలుగులోకి వచ్చింది. 29 –0002 నంబర్ గల ఎర్టిగా కారును ఆపి పరిశీలించగా, ఎటువంటి అనుమతులు లేకుండానే 11 కాటన్ బాక్సుల్లో ఇంపీరియల్ బ్లూ క్వార్టర్ బాటిల్స్ ను సూర్యాపేట నుంచి మున్యా నాయక్ తండాకు తరలిస్తున్నట్లు గుర్తించారు.కారులో ఉన్న డ్రైవర్ ధారవత్ సైదా, మరియు మద్యం కొనుగోలు చేసిన వ్యక్తి ధరవాత్ నాగును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరిపారు. పంచనామా నిర్వహించిన అనంతరం మద్యాన్ని, వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ అక్రమ మద్యం మొత్తం 528 క్వార్టర్ బాటిల్స్, వీటి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని అధికారులు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వి. మహేశ్వర్ హెచ్చరించారు.

## మార్చి నాటికి పనులు పూర్తి

కేబుల్ బ్రిడ్జి లను తన హయాం లోనే మంజూరు చేశానని, నేడు ఖమ్మంలో మున్నేరు నదిపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని, మిగిలిన రెండు బ్రిడ్జిల కంటే మున్నేరు కేబుల్ బ్రిడ్జి పెద్దదని అన్నారు. కేబుల్ బ్రిడ్జి వద్ద పర్యాటకంగా కూడా అభివృద్ధి జరిగేలా టూరిజం ప్యాకేజీ ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించామని మంత్రి తెలిపారు. ప్రపంచంలోనే బెస్ట్ గా ఉండే విధంగా కేబుల్ బ్రిడ్జి వద్ద లైటింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. బాలపేట, బల్లేపల్లి, ఖానాపురం చెరువుల నుంచి వర్షాకాలం వరద నీరు అధికంగా వస్తుందని, దీని నియంత్రణకు 200 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టామని అన్నారు. 10 రోజులలో ఎస్టిపి నిర్మాణ పాయింట్ ఖరారు చేసి పనులు ప్రారంభిస్తామని అన్నారు. మార్చి 2026 నాటికి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఖమ్మం నగరం మణిహారంగా ఉండేలా కేబుల్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 2న కొత్తగూడెం జిల్లాలో జరగనున్న సీఎం టూర్ విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు. దేశానికే తలమానికంగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఉంటుందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అధికంగా ఖనిజాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం లేదని, ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని పంపిన ప్రతిపాదన ఆమోదించిన సీఎం కు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఎర్త్ సైన్స్ విశ్వ విద్యాలయానికి మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టడం జరిగిందని, దీనినీ సీఎం ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ మీడియా సమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### సమన్వయంతో పనిచేయండి

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి నూతన అధ్యక్షుడికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలందరికీ భరోసా ఇస్తూ... వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఇదే విధంగా ఖమ్మం జిల్లాలో నూతన అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ పార్టీకి అట్టిపెట్టుకుని ఉన్న నాయకులు, కార్యకర్తలందరికీ సమ ప్రాధాన్యత ఇచ్చి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డీసీసీ మాజీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సోయం కృష్ణవేణికే మా మద్దతు

### ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పామార్ బాలాజీ..



**టి మీడియా, డిసెంబర్ 1,చర్ల :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చర్ల మేజర్ పంచాయతీకి పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సోయం కృష్ణవేణికి మద్దతు ప్రకటించిన శ్రీ గణేష్ ఆటో యూనియన్ 200 మంది డ్రైవర్లు ఓనర్లు. ఈ సందర్భంగా పామార్ బాలాజీ, మాట్లాడుతూ చర్ల పంచాయతీలో సుమారు 200 మంది ఆటో కార్మికులం గాని ఓనర్లు గాని ఉన్నామని ఈ 200 కుటుంబాల మద్దతు కూడా సోయం కృష్ణవేణి కి ఇస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ప్రెసిడెంట్ పామర్ బాలాజీ గౌరవ అధ్యక్షులు తెల్ల మల్లాజీ అజయ్ కుమార్ వైస్ ప్రెసిడెంట్లు దాన సరి సంపత్ బాలరాజులు సత్తిరాజు సెక్రటరీ కోడి రెక్కల నాగరాజు ఉప సెక్రటరీ చల్లా అశోక్ కుమార్ యూత్ ప్రెసిడెంట్ జంజీరాల తులసిరామ్ కంచర్ల సతీష్ కోశాధికారి కుక్కడప రాంబాబు స్టీరింగ్ కమిటీ సభ్యులు దొంతు ప్రసాదు సయ్యద్ యాకూబ్ పొగాకు నరసింహారావు చింతల హరిబాబు వేల్పుల శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.